ప్రజాశక్తి
గురువారం 22 ఆగస్టు 2024
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

ఫార్మాలో ఘోర ప్రమాదం

- రియాక్టర్ పేలి 18 మంది మృతి
- చెల్లాచెదురుగా పలువురి శరీర భాగాలు
- రోధిస్తున్న కుటుంబీకులు



అంబులెన్స్‌లో మృతిచెందిన కార్మికులు



కంపెనీలో అలుముకున్న పొగలు

ప్రజాశక్తి- అచ్యుతాపురం, అనకాపల్లి విలేకర్లు

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధి సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మాలో రియాక్టర్ పేలి 18 మంది మృతిచెందారు. సుమారు 50 మందికి పైగా వరకు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫార్మా రెండో అంతస్తులోని ప్రొడక్షన్ హాల్లో రియాక్టరు పేలడంతో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు చెల్లాచెదురుగా ఎగిరి పడ్డాయి. గాయాలపాలైన కార్మికులను అచ్యుతాపురం, అనకాపల్లి ఆసుపత్రులకు తరలించారు. సంఘటనా స్థలానికి కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం.దీపిక చేరుకున్నారు. ప్రమాద కారణాలను కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. కంపెనీ వద్ద మంటలు ఆర్పే క్రమంలో సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. సమీప ఫార్మా కంపెనీల అగ్నిమాపక సిబ్బందిని, ఎలమంచిలి, అచ్యుతాపురం, అనకాపల్లి, ఎన్‌టిపిసికి చెందిన అగ్నిమాపక దళాలను రప్పించి మంటలు ఆర్పే ప్రయత్నాలు



చికిత్స పొందుతున్న కార్మికులు

రూ.కోటి పరిహారం అందించాలి : సిపిఎం



కంపెనీ వద్ద ఆందోళన చేస్తున్న లోకనాథం తదితరులు

అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ ప్రైమ్ లిమిటెడ్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని, మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందించాలని, క్షతగాత్రులైనన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్‌చేశారు. కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే కమిటీల పేరుతో హడావడి చేస్తున్నారు తప్ప, కంపెనీల్లో ఉన్న లోపాలపై నిరంతరం తనిఖీలు చేయడంలేదన్నారు. కంపెనీ గేటు వద్ద సిపిఎం ఆద్వర్యాన ఆందోళన చేశారు.

ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. కె. ఎస్. వి.కుమార్ డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు.



చేశారు. సాయంత్రం 5 గంటల సమయానికి కంపెనీలో మంటలు అదుపులోకి వచ్చాయి. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు కలెక్టర్ ఫోన్‌లో

మిగతా 2లో..

బాలికపై వృద్ధుడి అత్యాచారం

వార్త మెయిన్‌లో..

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన మంత్రి కొల్లు

వార్త మెయిన్‌లో..

ఉరేసుకొని దంపతుల ఆత్మహత్య

వార్త 3లో..

మ్యాన్ హోల్‌లో దిగి కార్మికుడు మృతి

వార్త 3లో..

కచ్చితత్వంతో ఓటర్ల జాబితా

విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్



మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనలను పాటిస్తూ జిల్లాలో కచ్చితత్వంతో ప్రత్యేక ఓటర్ల సవరణ 2025 కార్యక్రమం జరగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2025 పై ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్ వైజర్లు, బిఎల్ఓలకు విఎంఆర్డిఏ చిల్డ్రన్స్ ఎరీనాలో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బిఎల్ఓను నియమించామని, ప్రతి బిఎల్ఓ తప్పకుండా రిజిస్టర్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటిని బిఎల్ఓలు సందర్శించి 2024 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు మరణించిన, వేరే ప్రాంతానికి తరలివెల్లిన ఓటర్ల తొలగింపులు, ప్రస్తుత ఓటరు కార్డులో మార్పులు, చేర్పులు వంటి వివరాలు కూడా తీసుకోవాలన్నారు. ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే పిఎస్‌లో ఉండాలని, అలాగే విఐపిల పేర్లు తొలగింపులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

పడిపోతున్న విద్యార్థుల ప్రవేశాలు

- తరగతుల విలీనంతో పాఠశాలలు దూరం
- కొన్ని చోట్ల ఉపాధ్యాయుల కొరత
- ఇంకొన్ని చోట్ల డిప్యుటేషన్ల సమస్య
- పేదలకు దూరమవుతున్న ప్రభుత్వ విద్య



ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది విద్యార్థుల ప్రవేశాలు తగ్గాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ఇంటర్మీడియట్ విద్యలో ప్రవేశాలు గతేడాది కంటే తగ్గినట్లు ఈ నెల 5న జరిగిన కలెక్టర్ల సదస్సులో విద్యాశాఖ సమర్పించిన నివేదికలో పేర్కొంది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచాలని విద్యాశాఖాధికారులను ఆదేశిస్తున్న ప్రభుత్వం, విధానపరమైన లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేయడంలేదు. దీంతో ఆశించిన ఫలితాలు ప్రవేశాల్లో రావడంలేదు. అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రవేశాలను పరిశీలిస్తే గతేడాది కంటే 49,421 మంది తగ్గాయి. అనకాపల్లి జిల్లాలో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు గతేడాది 2,64,828 విద్యార్థులుండగా, ఈ ఏడాది ఆ సంఖ్య 2,46,135 మందికి తగ్గారు. గతేడాది కంటే 18,693 ప్రవేశాలు తగ్గాయి. విశాఖపట్నం జిల్లాలో గతేడాది 4,60,063 మంది విద్యార్థుల నుంచి ఈ ఏడాది 4,29,335 మందికి పడిపోయింది. 30,728 మంది ప్రవేశాలు తగ్గాయి. తరగతులను సమీప పాఠశాలల్లో విలీనం చేయడం, కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల నిష్పత్తికి సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం, సబ్జెక్టు టీచర్ల కొరత ఏర్పడ్డం, డిప్యుటేషన్లపై బోధనేతర పనుల్లో ఉపాధ్యాయులను నియమించడం వంటి పలుకారణాలతో పేద విద్యార్థులు

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఫార్మాలో ఘోర ప్రమాదం

ఆదేశించారు. కంపెనీని అచ్యుతాపురం సెజ్‌లో 40 ఎకరాల్లో 2019లో రూ. 200 కోట్లతో ప్రారంభించారు. కంపెనీలో ఇంటర్మీడియట్ కెమికల్స్ తయారు చేస్తున్నారు. కంపెనీలో మొత్తం 381 మంది ఉద్యోగులు రెండు షిప్టుల్లో పని చేస్తున్నట్లు తెలిసింది. మధ్యాహ్నం షిఫ్ట్ మారుతున్న సమయంలో రియాక్టర్ పేలి పొగలు వ్యాపించడంతో ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు.

ఘటనా స్థలికి రాజకీయ, యూనియన్ల నాయకులు

ప్రమాద సంఘటనా స్థలాన్ని సిఐటియు నాయకులు ఆర్.రాము, గనిశెట్టి సత్యనారాయణ, కె.సోమనాయుడు, రామకృష్ణ తదితరులు చేరుకున్నారు. క్షతగాత్రులను పరామర్శించారు. టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని, జనసేన ఉత్తరాంధ్ర జిల్లాల రాజకీయ ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ తదితరులు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు.

ఎంపీ సిఎం.రమేష్ దిగ్భ్రాంతి

ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫార్మా ప్రమాదంపై ఆరా తీశారు.

పడిపోతున్న విద్యార్థుల ప్రవేశాలు

ప్రభుత్వ పాఠశాలలకు దూరమవుతున్నారు. సమీపంలోని ప్రయివేటు పాఠశాలలకు అనివార్య పరిస్థితుల్లో వెళ్తున్నారు.

ఈ ఏడాది పాఠశాలలు పున:ప్రారంభించి రెండు నెలలు పూర్తవుతున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు తగ్గడానికి గల కారణాలపై కూటమి ప్రభుత్వం లోతుగా సమీక్షించి గుర్తించిన లోపాలను సరిచేసే ప్రయత్నం చేయడంలేదు. పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దితే సరిపోదని, పాఠాలను బోధించే ఉపాధ్యాయులు కూడా సంపూర్ణంగా ఉన్నప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతాయని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలి. అనకాపల్లి జిల్లాలో ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతి పిల్లలు గతేడాది 39,740 మంది ఉండగా, ఈ ఏడాదికి ఆ సంఖ్య 34,190 మందికి తగ్గింది. 5,550 మంది తగ్గారు. రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు గతేడాది 1,94,830 మంది విద్యార్థులుండగా, ఈ ఏడాది 1,89,769కి పడిపోయింది. ఈ తరగతుల్లో 5,061 మంది తగ్గారు. ఇంటర్ విద్యలో గతేడాది 30,258 మంది విద్యార్థులుండగా, ఈ ఏడాది 22,176 మందికి తగ్గారు. 8,082 మంది విద్యార్థుల ప్రవేశాలు తగ్గాయి.

విశాఖపట్నం జిల్లాలో ప్రీ ప్రైమరీ, ఒకటో తరగతి పిల్లలు గతేడాది 70,409 మంది ఉండగా, ఈ ఏడాదికి ఆ సంఖ్య 62,937 మందికి తగ్గింది. 7,472 మంది విద్యార్థులు తగ్గారు. రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు గతేడాది 3,12,215 మంది విద్యార్థులుండగా, ఈ ఏడాది 3,04,292కి పడిపోయింది. ఈ తరగతుల్లో 7,923 మంది తగ్గారు. ఇంటర్ విద్యలో గతేడాది 77,439 మంది విద్యార్థులుండగా, ఈ ఏడాది 62,106 మందికి తగ్గారు. 15,333 మంది విద్యార్థుల ప్రవేశాలు తగ్గాయి.

క్లాప్ డ్రైవర్ల ఎస్‌డిసి, పిఎఫ్, ఇఎస్ఐ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : క్లాప్ డ్రైవర్ల ఎస్‌డిసి, పిఎఫ్, ఇఎస్ఐ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షుడు పి.వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యాన మద్రిపాలెం పిఎఫ్ కార్యాలయం ఎదుట క్లాప్ డ్రైవర్లు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్ల పూర్తి జీతంపై పిఎఫ్, ఇఎస్ఐ రికవరీ చేయాలని, కాంట్రాక్టర్ల బిల్లుల నుంచి జివిఎంసికి జమ చేయాలని, డ్రైవర్లు అందరికీ అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇవ్వాలని, స్వచ్ఛంద కార్పొరేషన్ కార్మికుని జీతం బ్రేకప్ వివరాలు ఇవ్వాలని, ఎస్ఎసి (స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్) కార్పొరేషన్ కార్మికుల నికర జీతాల వివరాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదని జెసిఎల్ ఇచ్చిన నిర్ధారణ మినిట్స్ కాపీ ఇవ్వాలని కోరారు. దీనిపై తాము ఇచ్చిన ఫిర్యాదుపై తనిఖీ జరిగినా వాటికి సంబంధించిన రిపోర్టు, తీసుకున్న చర్యలు తమకు అందలేదన్నారు. వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. 2021 నుంచి 2023 వరకు రూ.1200 వేతనం పైన బిఎఫ్ వాటాలను లెక్కించాలని, 2023 సెప్టెంబర్ నుంచి రూ.15 వేల జీతంపైన పిఎఫ్ కార్మికుడు, యజమాని వాటాలను కాంట్రాక్టర్ పెండింగ్ బిల్లుల నుంచి జివిఎంసి జమ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 660 మంది కార్మికులకు పిఎఫ్ స్లిప్పులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ మేరకు పిఎఫ్ రీజినల్ కమిషనర్‌కు, ఎస్ఎ రీజినల్ డైరెక్టర్‌కు యూనియన్ తరపున వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనిల్ కుమార్, సురేష్, సన్నీ, వెంకట్, రామకృష్ణ, రాజు, సతీష్, రవి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బళ్లు కార్మికులను తొలగించొద్దు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : మద్దిలపాలెం వద్ద ఆర్టీసీ స్థలంలో గత కొన్ని దశాబ్దాలుగా తోపుడుబళ్లను ఉంచి జీవనోపాధి పొందుతున్న కార్మికులను అక్కడ నుంచి తొలగించి, ఆ స్థలాన్ని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రైవేటు వ్యక్తులకు దీర్ఘకాలం లీజుకు ఇవ్వడం సరికాదని మద్దిలపాలెం తోపుడు బండ్ల కార్మిక సంఘం (సిఐటియు) జోన్ గౌరవాధ్యక్షుడు పి.వెంకటరావు, జిల్లా కార్యదర్శి ఎ.సింహాచలం పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ వ్యక్తులకు దీర్ఘకాలం లీజుకు ఇవ్వాలనుకునే స్థలాన్ని తోపుడుబండ్ల కార్మికులు 32 మందికి, 35 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వాలని కోరారు. వీరందరి ఉపాధికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎ.అప్పారాజుకు వినతి పత్రం సమర్పించారు.

సమస్యలపై జివిఎంసి కాంట్రాక్టర్ల తీర్మానం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు గొంప చంద్రమౌళి ఆధ్వర్యంలో బుధవారం నగరంలో నిర్వహించారు. గ్రాంటు, జివిఎంసి సాధారణ పద్దులో ఉన్న పెండిగు బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, లయబిలిటీ పిరియడ్ దాటి పెండింగులో ఉన్న ఇఎండి, ఎఫ్ఎస్డి , ఏఎస్డిలను కూడా వెంటనే చెల్లింపులు జరిపేలా, కాంట్రాక్టర్ల అంతర్గత సమస్యను పరిష్కరించేందుకు కమిషనర్ సమక్షంలో సంబంధిత అధికారులతో వెంటనే ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

సాగర తీరంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: ఉపకార ట్రస్ట్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు, చిరంజీవి యువత విశాఖ జిల్లా ఆధ్వరంలో బుధవారం సాయంత్రం బీచ్ రోడ్ లోని విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా మెగాస్టార్ చిరంజీవి ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జూనియర్ చిరంజీవి ధర్మతేజ డాన్సులు, డైలాగులతో అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అభిమానులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్, జనసేన వైద్య విభాగం అధ్యక్షుడు బొడ్డేపల్లి రఘు, కార్పొరేటర్ కందుల నాగరాజు, శంకు వెంకటేశ్వరరావు, ఎస్.ఎల్లాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి కోచింగ్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఈ నెల 26 నుంచి 3 నెలల పాటు ఊర్వశి జంక్షన్ వద్ద డిఎస్‌సి కోచింగ్ ఇవ్వనున్నట్లు అల్లూరి స్టడీ సర్కిల్ కో-ఆర్డినేటర్ పి.సతీష్ తెలిపారు. అనుభవజ్ఞులైన నిపుణులతో కోచింగ్ ఉంటుందని పేర్కొన్నారు వివరాలకు స్టడీ సర్కిల్ కో-ఆర్డినేటర్ పి.సతీష్ (9347205549)కు ఫోన్ చేసి పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థికి 'చారిటీ బాక్స్' సాయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పోర్టు రోడ్డులో సైకిల్‌పై టీ అమ్ముతూ జీవనం సాగిస్తున్న వెంకటరావు గత ఏడాది లారీ ఢీకొని మృతిచెందడంతో ఆయన కుమారుడు మణి కీర్తన్ చదువు బాధ్యతను చారిటీ బాక్స్ నిర్వాహకులు తీసుకున్నారు. మణికీర్తన్ నగరంలోని ప్రైవేటు కళాశాలలో బిఎస్సీ కంప్యూటర్స్ చదువుతున్నందున, అతని రెండో సంవత్సరం ఫీజు రూ.36 వేలు చారిటీ బాక్స్ గత ఏడాది చెల్లించగా, మూడో సంవత్సరం ఫీజు రూ.36 వేలు బుధవారం కళాశాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్స్ కార్యదర్శి దౌలూరు శంకరరావు మాట్లాడుతూ రెండున్నరేళ్లుగా చారిటీ బాక్స్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు.

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల పరిష్కార కమిషన్, విజయవాడ

M.A.NO. 59 / 2024
IN
F.A.NO. 732/2011

BETWEEN
1) తుమ్మిడి బ్రదర్స్,
రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్ – తుమ్మడి రామ్ కుమార్
2) తుమ్మిడి బ్రదర్స్,
రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ – జి.ఆనంద్ ... పిటిషనర్స్
మరియు
1. శ్రీమతి సి.హెచ్.కె.మణి
2. శ్రీ చెన్న ధర్మారావు ... రెస్పాండెంట్స్

నోటీస్ టు రెస్పాండెంట్ నెం.1 మరియు 2

R-1. శ్రీమతి సి.హెచ్.కె. మణి, భర్త: చెన్న ధర్మారావు
R-2. శ్రీ చెన్న ధర్మారావు, తండ్రి: (లేటు) జోగులు మీరు ఇరువురు ఒకే నివాసమైన డోరు నెం. 45-2-63/7, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.

పిటిషనర్స్ రెస్పాండెంట్స్ పైన పిటిషన్ వేసి యున్నారు. పిటిషన్లో మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కమీషన్ వారు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ, మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తం శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు కేసు ది.17-09-2024వ తేదీన వాయిదా ఉన్నదని, యీ పత్రికా ముఖముగా తెలియపరుస్తూ, సదరు తేదీ అనగా ది.17-09-2024వ తేదీన ఉ॥ గం.10-30 లకు మీరు కానీ, మీ తరఫున అడ్వకేట్ ద్వారా గాని పై కమిషన్ వారి ముందు హాజరై మీ తరఫున వాదనలు విన్నవించుకోవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీ పరోక్షమున పై దావాని విచారించి, తీర్మానించెదరని శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కమీషన్ వారి అనుమతితో)

విజయవాడ,
ది. 22-08-2024

ఇట్లు, **సుంకర లోకేష్, అడ్వకేట్**
విజయవాడ, 9948774256

కెజిహెచ్‌లో ప్రత్యామ్నాయ వైద్య సేవలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్ల సమ్మె జరుగుతున్న నేపథ్యంలో విశాఖపట్నం కెజిహెచ్‌లో ఓపి, సి అత్యవసర సేవలు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయటంతో రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద మీడియాకు తెలిపారు. జూనియర్ డాక్టర్లు పనిని బహిష్కరించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురైనప్పటికీ, బుధవారం కెజిహెచ్‌లో 1770 మందికి ఓపి రోగులు, 89 ఐపి రోగులు అనగా అడ్మిషన్సు, 3 ఎమర్జన్సీ చికిత్సలు, 14 మందికి ఎలక్టివ్ చికిత్సలు అందించినట్లు తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S.306/2023

Between:
CANARA BANK,Muralinagar Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
M/s. Bharat Enterprises, Rep. by its proprietor Paila Lakshmana Rao& another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Bharat Enterprises, Rep. by its proprietor Sri Paila Lakshmana Rao, S/o. late Mohana Rao, Hindu, aged about 23 years, Office at D.No.30-12-44, Opp. Big C Showroom, Dabagardens, Visakhapatnam-530020.
D-2: Sri Paila Lakshmana Rao, S/o. late Mohana Rao, aged about 23 years, proprietor of M/s. Bharat Enterprises, R/at D.No.30-12-44,Opp. Big C Showroom, Dabagardens, Visakhapatnam-530020.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **28-08-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-08-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. NARASIMHA SAI, Advocate
Ram Nagar, Visakhapatnam.
Cell: 9885458030.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
E.P. 114/2023 in O.S. 1084/2014

Between:
Sri Dasari Kumar Raju ...D.Hr/Plaintiff
And
Sri Dasari Gowramma & 3 others ...J.Drs/Defendants

NOTICE

To,
J.Dr No.2: Dasari Ganga Bhavani, W/o. late Ramu, Hindu, aged 40 years, R/at D.No.36-25-3/2, Kotha Reddy Kancharapalem, Visakhapatnam.
J.Dr No.3: Dasari Usha Rani, W/o. late Ramu, Hindu, aged18 years, Rest-do-.
J.Dr No.4: Dasari Dhanush, S/o. late Ramu, Hindu, aged 16 years, Rest-do-.

Please take notice that the above named D.Hr, in the above matter presented an application to this Court, that the Court may execute on your behalf a deed of sale whereof a draft sale deed is hereunto annexed to the EP schedule property under Order 21 Rule 34 of C.P.C., and the matter stands posted to **13-09-2024** for your appearance, on that day at **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
R. PARAMESWARA RAO, Advocate
Visakhapatnam. **Cell: 9985613003.**

IN THE HON'BLE COURT OF XIII ADDL. DISTRICT JUDGE AT GAJUWAKA
IA 572/2023 in Mvop 1061/2007.

Between
Chitra Rajeswari (Died)
w/o chitra Venkata Rao **...Petitioner**
And
Sappa Bhagavathi & 2 Others ...Respondent
To
Sappa Bhagavathi
S/o Sanyasi Rao (Late)
D.no: 13-44-A,
Dronamraju Nagar, Pendurthy,
Viakhapatnam.

NOTICE

Take notice that you are hereby directed to appear before the Hon'ble Court on **03-09-2024 at 10.30 am** Without fail or otherwise the matter will be decided in your absence.

(By Order of the court)
Advocate for Petitioner.
K.Muralidhar, Advocate,
Gajuwaka Visakhapatnam
21.08.2024 9849392477

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GAJUWAKA.
E.A.99 of 2023 in E.P.30 of 2023 in O.S.1 of 2004.

Between:
Guru Udaya Chendra (Died) & others. ... Petitioners / D.Hrs.
And:
Tiyyala Sankarayya (Died) and others. ... Respondents /J.Drs.

NOTICE

To:
2) Tiyyala Venkata Ramana Murthy S/o. Sankarayya, aged about 70 years, residing at Door No. 23-14-24 and 25, Tiyyala Vari Veedhi, Kurupam Market, Visakhapatnam-1
4) Koyya Prasada Reddy, S/o. late Satyanarayana Reddy, aged about 45 years, Landlord, residing at D.No.8-66, Aganampudi village, Gajuwaka Mandal, Visakhapatnam District.
5) Gedela Sreenivasrao, S/o. late Ramunaidu, aged about 35 years, Cultivation, residing at D.No.49-5-8, Padmanabha Nilayam, Lalithanagar, Akkayyapalem, Visakhapatnam-16.
9) Tiyyala Saraswathi, d/o Sankarayya, Hindu, aged 40 years, residing at D.No. 23-14-24 and 25, Tiyyala Vari Veedhi, Kurupam Market, Visakhapatnam-1
10) Tiyyala Lakshmi, D/o Sankarayya, Hindu, aged 48 years, rest do.
11) Tiyyala Savitri D/o Sankarayya, Hilndu, aged 35 years, rest do.
12) Tiyyala Binodini, W/o Late Vijayakumar, Hindu, aged about 60 years, house hold duties, rest do.
13) Tiyyala Sekhar kumar, S/o Late Vijay Kumar, Hindu, aged 35 years, rest do.
14) Tiyyala Sridhar, s/o Late Vijay Kumar, Hindu, aged 33 years, rest do.

The Petitioners / D.Hrs filed the E.A.99 of 2023 in E.P.30 of 2023. The above EA is posted to **Dt.4-9-2024** for your appearance. Hence you are hereby directed to appear either personally or through your counsel at **10.30 A.M. on dt.4-9-2024.** Failing which the matter will be decided in your absence.

P.A.NARASIMHAM,
Advocate, Anakapalle.
PH: 92466 33373.
Anakapalle,
Dt.21-08-2024.

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT GAJUWAKA.
E.A.100 of 2023 in E.P.30 of 2023 in O.S.1 of 2004.

Between:
Guru Udaya Chendra (Died) & others. ... Petitioners / D.Hrs.
And:
Tiyyala Sankarayya (Died) and others. ... Respondents /J.Drs.

NOTICE

To
2) Tiyyala Venkata Ramana Murthy S/o. Sankarayya, aged about 70 years, residing at Door No. 23-14-24 and 25, Tiyyala Vari Veedhi, Kurupam Market, Visakhapatnam-1
4) Koyya Prasada Reddy, S/o.late Satyanarayana Reddy, aged about 45 years, Landlord, residing at D.No.8-66, Aganampudi village, Gajuwaka Mandal, Visakhapatnam district.
5) Gedela Sreenivasrao, S/o. ate Ramunaidu, aged about 35 years, Cultivation, residing at D.No.49-5-8, Padmanabha Nilayam, Lalithanagar, Akkayyapalem, Visakhapatnam-16.
9) Tiyyala Saraswathi, d/o Sankarayya, Hindu, aged 40 years, residing at D.No. 23-14-24 and 25, Tiyyala Vari Veedhi, Kurupam Market, Visakhapatnam-1
10) Tiyyala Lakshmi, D/o Sankarayya, Hindu, aged 48 years, rest do.
15) Tiyyala Savitri D/o Sankarayya, Hilndu, aged 35 years, rest do.
16) Tiyyala Binodini, W/o Late Vijayakumar, Hindu, aged about 60 years, house hold duties, rest do.
17) Tiyyala Sekhar kumar, S/o Late Vijay Kumar, Hindu, aged 35 years, rest do.
18) Tiyyala Sridhar, S/o Late Vijay Kumar, Hindu, aged 33 years, rest do.

The Petitioners / D.Hrs filed the E.A.100 of 2023 in E.P.30 of 2023. The above EA is posted to **Dt.4-9-2024** for your appearance. Hence you are hereby directed to appear either personally or through your counsel at **10.30 A.M. on Dt.4-9-2024.** Failing which the matter will be decided in your absence.

P.A.NARASIMHAM,
Advocate, Anakapalle.
PH: 92466 33373.
Anakapalle,
Dt.21-08-2024.

మంత్రి దుర్గేష్‌ను కలిసిన సందీప్

ప్రజాశక్తి -మధురవాడ: విశాఖపట్నం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన నాయకులు శాఖరి శ్రీనివాస్ ఉన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణపై స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.విష్ణుమూర్తి మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి సమాజాన్ని ఏ విధంగా పట్టి పీడిస్తున్నదీ వివరించారు. ఎపి స్టేట్ ఎయి డ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.రవిభాస్కర్ మాట్లాడుతూ ఎయిడ్స్ సంక్రమణపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ డి.ప్రవీణ, డాక్టర్ ఎస్ అప్పలనాయుడు,ఎస్ శ్రీను, డాక్టర్ బి సహదేవుడు, డాక్టర్ పి గౌరీశంకర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పద్మనాభం :హెచ్ఐవి ఎయిడ్స్‌పై బుధవారం రెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో 'మీకు తెలుసా?' అంటూ రెండు నెలల పాటు అవగాహన, ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లింక్ వర్కర్ స్కీమ్ సూపర్‌వైజర్ టి.చంద్రశేఖర్ వెల్లడించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఎం.సన్యాసిరావు, సిహెచ్.ఎం.దివ్య, ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, లింక్ వర్కర్ ఎం.జ్యోతి, ఆశాలు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక యువత పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-సీతమ్మధార : 46వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అండర్-19 జూనియర్ బాలురు, బాలికల అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో స్థానిక డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఈనెల 17,18 తేదీలలో శ్రీ సత్యసాయి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ జిల్లా కదిరి ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో స్థానిక ఎల్‌బి కాలేజీకి చెందిన బిఎస్‌సి విద్యార్థులు ఎల్.వెంకటేష్, ఆర్.నిఖిల్ విశాఖ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి, ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జిఎస్‌కె.చక్రవర్తి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ఎస్ లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

కొచ్చువేలి - షాలిమార్ - కొచ్చువేలి ప్రత్యేక రైళ్ల పొడిగింపు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ప్రయాణికుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి కొచ్చువేలి - షాలిమార్ - కొచ్చువేలి మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే నిర్ణయించింది. ఈ క్రమంలో 06081 కొచ్చువేలి - షాలిమార్ ప్రత్యేక రైలు ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 13వ తేదీ ప్రతి శుక్రవారమూ సాయంత్రం 16:20 గంటలకు కొచ్చువేలిలో బయలుదేరి మరుసటి రోజు రాత్రి 22:50 గంటలకు దువ్వాడ, మూడవ రోజు ఆదివారం మధ్యాహ్నం 13:40 గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. 06082 షాలిమార్ - కొచ్చువేలి ప్రత్యేక రైలు ఈ నెల 26 నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ప్రతి సోమవారము మధ్యాహ్నం 14:20 గంటలకు షాలిమార్‌లో బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 04:18 గంటలకు దువ్వాడ, మూడవ రోజు బుధవారం ఉదయం 4:20 గంటలకు కొచ్చువేలి చేరుకుంటుంది. ఈ రైళ్లు కొల్లం, కాయంకుళం, చెంగన్నూర్, తిరువళ్ల, కొట్టాయం, ఎర్నాకులం టౌన్, అలువా, త్రిస్సూర్, పాలక్కాడ్, కోయంబత్తూరు, తిర్పూర్, ఈరోడ్, సేలం, జోలార్ పేట, కాట్పాడి , రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విజయనగరం, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, భువనేశ్వర్, భద్రక్ మీదుగా ప్రయాణిస్తాయని వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు.

రైళ్ల దారి మళ్లింపు

ఉత్తర ప్రాంతంలోని పల్వాల్-న్యూ ప్రిత్లా యార్డ్ మధ్య రైలు కనెక్టివిటీకి సంబంధించి పల్వాల్ స్టేషన్ వద్ద ప్రీ ఎన్ఐ , నాన్ ఇంటర్లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లించారు. 20805 విశాఖపట్నం-న్యూఢిల్లీ ఏపీ ఎక్స్ ప్రెస్‌ను సెప్టెంబర్ 4 నుంచి 15వ తేదీ వరకు ఆగ్రా కంటోన్మెంట్-మిటావలి-ఘజియాబాద్-న్యూఢిల్లీ మీదుగా మళ్లిస్తారు. 20806 న్యూఢిల్లీ- విశాఖపట్నం ఏపీ ఎక్స్ ప్రెస్‌ను సెప్టెంబర్ 6 నుంచి 17వ తేదీ వరకు ఆగ్రా కంటోన్మెంట్-మిటావలి-ఘజియాబాద్-న్యూఢిల్లీ మీదుగా మళ్లిస్తారు. 20807 విశాఖపట్నం-అమృతసర్ హీరాకుడ్ ఎక్స్ ప్రెస్ సెప్టెంబర్ 6, 7, 10, 13, 14 తేదీల్లో ఆగ్రా కంటోన్మెంట్-మిటావలి-ఘజియాబాద్ మీదుగా మళ్లిస్తారు. ప్రజలు మార్పులను గమనించాలని కె.సందీప్ కోరారు.

స్టార్టప్ ఆలోచనలకు పురస్కారం

గీతంలో ఎంటర్‌ప్రెన్యూర్ దినోత్సవం : నేటివ్ అరకు కాఫీ వ్యవస్థాపకుడికి సన్మానం

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఆధ్వర్యంలో ప్రపంచ ఎంటర్‌ప్రెన్యూర్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గీతం ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ దేశంలో స్టార్టప్ సంస్కృతి పెరుగుతోందని, ఉన్న అవకాశాలను సద్వినియోగించేసుకుని ఉన్నతస్థానానికి చేరాలని ఆకాంక్షించారు. గీతం సిఐఐ ఎన్.క్రిష్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలతో పాటు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దడానికి గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో రూ.100 కోట్ల రూపాయలతో గీతం విడిసి విభాగాలు పని చేస్తున్నాయన్నారు.



రాంకుమార్ వర్మను సత్కరిస్తున్న గీతం ప్రతినిధులు

నేటివ్ అరకు కాఫీ వ్యవస్థాపకుడికి సన్మానం

ప్రపంచ ఎంటర్‌ప్రెన్యూర్ దినోత్సవం సందర్భంగా విశాఖ కేంద్రంగా నేటివ్ అరకు కాఫీ సంస్థను స్థాపించి కాఫీ ఉత్పత్తులతో ఆకర్షిస్తున్న వ్యవస్థాపకుడు రామ్‌కుమార్‌వర్మను గీతం ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, సిఐఐ ఎన్.క్రిష్ సన్మానించారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్‌వర్మ మాట్లాడుతూ 17ఏళ్ల క్రితం సేల్స్‌మెన్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, పలు కార్పొరేట్ సంస్థల్లో వివిధ స్థాయిలో పనిచేసిన తర్వాత ఐబిఎమ్ కంపెనీలో డిజిఎమ్‌గా పనిచేస్తున్న కాలంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా మారాలన్న ఆలోచనతో నేటివ్ అరకు కాఫీ పేరిట సంస్థను ప్రారంభించి విస్తరించానన్నారు. అరకు వ్యాలీలోని 4వేల మంది గిరిజనులతో కాఫీ పండిరచడంతో పాటు గిట్టుబాటు ధర అందించడం, పలు గిరిజన గ్రామాలను దత్తత తీసుకుని సాయం చేస్తున్నానన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ విభూతి, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు, గీతం ఎంటర్‌ప్రెన్యూర్ క్లబ్ అధ్యక్షుడు, సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు. నూతన స్టార్టప్ ఆలోచనలతో ముందుకు వచ్చిన గీతం విద్యార్థులను సన్మానించి జ్ఞాపికను అందించారు.

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య



మృతులు గెద్దాడ శ్రీను, దేవి

ప్రజాశక్తి-ఉక్కునగరం : అప్పుల బాధతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం వడ్లపూడిలో చోటు చేసుకుంది. దువ్వాడ పోలీసులు అందించిన వివరాలివి. జివిఎంసి 87 వ వార్డు, శెట్టిబలిజ వీధి, వడ్లపూడికి చెందిన భార్యాభర్తలు గెద్దాడ. శ్రీను (40) గెద్దాడ దేవి(33) ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడు శ్రీను నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగికాగా, అతని భార్య దేవి బాలజ్యోతి ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నారు.అందిన సమాచారం మేరకు దువ్వాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వివరాలను సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. మృతుల బంధువుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన దువ్వాడ పోలీసులు, కేసు దర్యాప్తు చేపట్టారు.మృతులకు ఒక బాబు, పాప ఇద్దరు పిల్లలున్నారు.

మ్యాన్ హోల్‌లో దిగి కార్మికుడు మృతి

ప్రజాశక్తి-విశాఖపట్నం : డ్రెయినేజీ పనుల పరిశీలన నిమిత్తం పెందుర్తిలో మ్యాన్ హోల్‌లోకి దిగిన కార్మికుడు ఊపిరాడక మృతి చెందాడు. విధుల్లో భాగంగా బుధవారం జాకీర్ (25) డ్రెయినేజీ పనులను పరిశీలించేందుకు 10 అడుగుల లోతు ఉన్న మ్యాన్ హోల్‌లోకి దిగాడు. అక్కడ ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని జాకీర్‌ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ పదవికి ఇటీవల రాజీనామా చేసిన తగరపువలస కు చెందిన తమ్మి న అశోక్, బుధవారం జనసేనలో చేరారు.ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరినట్లు తెలిపారు. జనసేన ఒకటో వార్డు ఇన్‌ఛార్జి పరిమి భువనేశ్వరి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన అశోక్‌కు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పంచకర్ల సందీప్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు

రోడ్డు పక్కనున్న తోపుడు బళ్ల తొలగింపు

ప్రజాశక్తి- సీతమ్మధార :డిఆర్ఎం కార్యాలయం జంక్షన్ నుండి దాలిరాజు సూపర్ మార్కెట్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తోపుడు బళ్లను బుధవారం జివిఎంసి సిబ్బందితో తొలగించినట్లు నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వాణిశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు ఫుట్‌పాత్ ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తుండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయని అందిన ఫిర్యాదు మేరకు రోడ్డు పక్కన ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న తోపుడుబళ్లను తొలగించినట్లు తెలిపారు. జివిఎంసి సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు. తొలగించిన దుకాణాల స్థానంలో మళ్లీ దుకాణాలు పెడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

తప్పుడు ప్రచారం తగదు

ప్రజాశక్తి -గాజువాక :గతంలో తాను మాట్లాడిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని 65వ వార్డు టిడిపి అధ్యక్షుడు రట్టి వాసు ఆరోపించారు. బుధవారం వార్డు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటంలో భాగంగా, వార్డులోని కొందరు వైసిపి నేతల ప్రోద్భలంతోనే అప్పట్లో తాను స్థానిక కార్పొరేటర్‌పై ఆరోపణలు చేశానన్నారు.

అదే కార్పొరేటర్ టిడిపిలో చేరాక, అతనితో కలిసి పనిచేసిన తర్వాత అప్పట్లో తనతో వైసిపి నేతలు చేయించిన ఆరోపణలు తప్పుడువని గుర్తించానన్నారు. ఇపుడు వాటినే పట్టుకుని సోషల్‌మీడియాలో ట్రోలింగ్ చేస్తూ కొందరు ప్రచారం చేస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో వార్డు కార్యదర్శి కర్రి కృష్ణ, మహిళా నాయకురాలు సిగటాపు సుజాత, సమ్మిడి ఉమ, రట్టి జయమ్మ, కొట్టి శ్రీలక్ష్మి, శివంగి నాగేశ్వరరావు, బూసర యూస్నీ తదితరులు పాల్గొన్నారు

విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పాఠశాల యాజమాన్య కమిటీలకు ఎమ్మెల్యే గంటా పిలుపు



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-ఆనందపురం: పాఠశాల యాజమాన్య కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోకుండా విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే తొలిగా 16వేల పైచిలుకు పోస్టులతో మెగా డిఎస్‌సి ప్రకటించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలు, విధానాలను అనుగుణంగా విద్యాకమిటీలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

బుధవారం కొత్తగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులతో పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమావేశంలో గంటా మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో నియోజకవర్గంలో 98 శాతం విజయాలు కూటమి సొంతం కావడం అభినందనీయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకు 94 వేల ఓట్ల పైచిలుకు భారీ మెజారిటీతో వస్తే, పాఠశాల కమిటీ ఎన్నికల్లో అంతకు మించిన ఫలితాలను ఇ చ్చిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు పెంచేందుకు విద్యాకమిటీలు పనిచేయాలన్నారు. ప్రభుత్వమిచ్చే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, డివిఎన్.రాజు, కె.రామానాయుడు, చిక్కాల విజయ్‌బాబు, పి.వి.నరసింహం, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, సోంబాబు, బిఆర్‌బి నాయుడు, తాత్రాజు అప్పారావు పాల్గొన్నారు.

కూటమిలో లుకలుకలు, కలహాలు

ఆనందపురం: కొత్తగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీల ప్రతినిధులతో పెద్దిపాలెం చెన్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ విజయోత్సవ సభలో కూటమి నేతల కలహాలు బయటపడ్డాయి. అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ ఫొటో లేకపోవడంతో ఆగ్రహించిన జనసేన శ్రేణులు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. గతంలోనూ ఇక్కడే జరిగిన కూటమి సమావేశంలో పవన్‌కల్యాణ్ ఫొటో చిన్నదిగా వేయడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన జనసేన నేతలు, విషయాన్ని ఎమ్మెల్యే గంటా దృష్టికితీసుకెళ్లడంతో అప్పటికప్పుడు పవన్‌కల్యాణ్ పెద్ద ఫొటో అతికించి జనసేన శ్రేణులను సంతృప్తి పరిచి, సమావేశం కొనసాగించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే గంటా పాల్గొనే విజయోత్సవ సభలో ఏకంగా సందీప్ ఫొటో లేకపోవడాన్ని తీవ్రంగా గర్హిస్తూ బాయ్‌కాట్ చేశారు. ఐదేళ్లపాటు సాఫీగా సాగాల్సిన స్థితిలో జనసేన శ్రేణుల మనోభావాలను కించపరిచేలా పదేపదే ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని ఆ పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఎమ్మెల్యే గంటా పాల్గొనే కార్యక్రమాల్లోనే ఇలా జరుగుతున్నాయని విమర్శిస్తున్నారు. దీనిపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందామని పంచకర్ల సందీప్ హామీ ఇవ్వడంతో జనసేన శ్రేణులు శాంతించినట్లు సమాచారం. మొత్తానికి కూటమి శ్రేణుల్లోని భాగస్వామ్య పార్టీల మధ్య ఫొటో గొడవలు ఎక్కడికక్కడే రచ్చ రేపుతున్నాయి.

మత్తు నుంచి యువతను రక్షించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన భారీ ర్యాలీ



గాజువాకలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ.

ప్రజాశక్తి -గాజువాక : గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను అరికట్టాలని, వాటి నుంచి యువత భవిష్యత్‌ను రక్షించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూజీవిత కాలంలో యువత చెడు వ్యసనాలు, మత్తుకు బానిసలై అనేక నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మహిళలపై దాడులు పెరిగాయన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలని కోరారు. కోల్‌కత్తా వైద్య విద్యార్థి హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాజు ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎల్‌జి నాయుడు, అధ్యక్షుడు జి రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, గుణ, కుసుమ మౌని, అజయ్,, నిఖిల్, నితీష్, దిలీప్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి- పెందుర్తి : యుజిడి ఏర్పాటుతో అధ్వానంగా తయారైన జివిఎంసి 95వ వార్డు చీమలపల్లి రోడ్డు పనులను కూటమి నేతలు పరిశీలించారు. యుజిడి ఏర్పాటుకు గోతుల తవ్వడంతో రోడ్డంతా అధ్వానంగా మారడంతో రాకపోకలకు ప్రజలు పడుతున్న కష్టాలపై స్థానికులు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు దృష్టికి తేగా, ఎమ్మెల్యే చొరవతో పనులను జరుగుతుండడంతో వాటిని పరిశీలించారు. ఎమ్మెల్యే పంచకర్ల ఆదేశాలతో కూటమి నాయకులు ఎస్ ప్రకాశరావు, ఆర్.కిషోర్, కె.శంకరరావు, అయితా శీను బుధవారం రోడ్డు పనులను పరిశీలించారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కారం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్మశానవాటికను పరిరక్షించండి

ప్రజాశక్తి -భీమునిపట్నం: జివిఎంసి మూడోవార్డు జలగెడ్డలో మత్స్యకార సామాజిక తరగతికి చెందిన శ్మశానవాటికను ఆక్రమణ నుంచి పరిరక్షించాలని ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం ప్రతినిధులు కోరారు.ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవిపి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.శ్మశానవాటిక స్థలంలో హోటల్ ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇవ్వడంలో అంతర్యం అంతుపట్టడం లేదన్నారు. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి

వినాయక చవితికి ముహూర్తపు రాట



గణేషుని ఉత్సవాలకు రాట వేస్తున్న గోవింద్ దంపతులు

ప్రజాశక్తి -సీతమ్మధార: సీతమ్మపేటలోని దుర్గ గణపతి ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలకు స్థానిక టిడిపి కార్పొరేటర్ సారిపల్లి గోవింద దంపతుల ఆధ్వర్యంలో ముహూర్తపు రాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ నజీర్ శ్యామల దీపిక హాజరుకాగా, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

• హౌసింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దిశానిర్దేశం



నడుపూరు లే-అవుట్ పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు గ్రౌండ్ కాని ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బుధవారం పెదగంట్యాడ మండలం నడుపూరులోని 160 ఎకరాల్లో నిర్మితమవుతున్న ఇళ్ల లేఅవుట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్న గృహాలన్నీ త్వరితగతిన పూర్తికావాలన్నారు. ప్రతి రోజూ పురోగతి ఉండాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నడుపూరు లే అవుట్‌లో 6,216 గృహాలను మంజూరు చేయగా,403 ఇళ్ల నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్లలో గృహాలు సకాలంలో నిర్మాణం జరిగేలా ప్రణాళికలు చేయాలని సూచించారు.. క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బందితో ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకొని ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలోహౌసింగ్ డిఇఇ ఇంజినీర్ సత్యనారాయణ, తహసీల్దార్ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు దివీస్ ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న దివీస్ డైరెక్టర్, జిఎం

ప్రజాశక్తి -తగరపువలస : భారత్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హరియాణాలోని రోహ్‌తక్‌లో ఈ నెల 2 నుంచి 4వరకు జరిగిన జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన భీమిలి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులైన క్రీడాకారులకు దివీస్ ఆర్థికసాయం అందించింది. బుధవారం దివీస్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని చిప్పాడ, అన్నవరం, పెద నాగమయ్యపాలెం, మూలకుద్దు తదితర గ్రామాలకు చెందిన 17 మంది క్రీడాకారులకు ఒక్కొక్కరికి రూ 35 వేలు చొప్పున సంస్థ డైరెక్టర్ ఎస్ దేవేందరరావు బుధవారం ఆర్థికసాయం చేశారు. వీరంతా వచ్చేనెల 4 నుంచి 7 వరకు నేపాల్‌లో జరగనున్న అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రవేశ రుసుం, ప్రయాణ ఖర్చులకు సాయం అందజేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో దివీస్ జిఎం వైఎస్ కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎల్‌వి రమణ, ఇంజనీరింగ్ విభాగం జిఎం ఇ.రామకృష్ణ, కోచ్ వాసుపల్లి ఆదినారాయణ, సిఎస్ఆర్ ప్రతినిధులు శ్రీనివాస్, శేఖర్‌బాబు, పి పైడినాయుడు పాల్గొన్నారు

2 నుంచి డిప్యూటీ సిఎం కప్ టి10 క్రికెట్ టోర్నీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజాశక్తి- సీతమ్మధార : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా వచ్చేనెల 2 నుంచి నిర్వహించే డిప్యూటీ సిఎం కప్ టి10 క్రికెట్ టోర్నీని విజయవంతం చేయాలని దక్షిణ ఎమ్మెల్యే, జనసేన జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. బుధవారం. రాజేంద్రనగర్‌లోని పార్టీ నగర కార్యాలయంలో టోర్నీకి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జనసేన అధినేత పుట్టినరోజున క్రికెట్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు.. వంశీ యువసేన నేత, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.విద్యాసాగర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో జివిఎంసి 98 వార్డుల నుంచి ఒక్కో జట్టు పాల్గొనవచ్చన్నారు. వన్‌టౌన్ వెలమపేట ఇందిరాగాంధీ స్టేడియంలో టోర్నీకి సంబంధించి మొత్తం పోటీలు జరుగుతాయన్నారు. ఈనెల 28లోగా ఆసక్తిగల జట్లు రూ.వెయ్యి ఎంట్రీ ఫీజుతో తమపేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు రూ.50వేలు, రన్నరప్‌కు రూ.30వేలు, మూడోస్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేలు నగదు బహుమతులను అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 91822 50409, 98488 29197 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు. సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు మొకర గోపి, సందల రవి కుమార్, 31వ వార్డు అధ్యక్షురాలు కొల్లూరు రూప, టి వరలక్ష్మి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 23న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ ఆపరేషన్స్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. తగరపువలస మెయిన్ రోడ్డు, చిట్టివలస, కొత్తపేట, సంతపేట, కొండపేట, బంగ్లామెట్ట, గణేష్ థియేటర్ రోడ్డు, ఆదర్శనగర్, జ్యూట్ మిల్లు కార్మికవాడతో పాటు భీమిలి మండలం, తాటితూరు, టి నగరపాలెం, మజ్జివలస, సింగనబంద, లక్ష్మీపురం, నారాయణరాజు పేట గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

వేపగుంట : స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని పురుషోత్తపురం, కృష్ణరాయపురం 11కెవి ఫీడర్ల పరిధిలో ఈనెల 23న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ మూడో జోన్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. కృష్ణరాయపురం, హౌసింగ్‌బోర్డు కాలనీ, సంతోష్‌నగర్, జ్యోతినగర్, జివి.కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నిలిపి వేయబడును.

మధురవాడ: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని నగరంపాలెం 11కెవి ఫీడర్‌లో ఈనెల 23న శుక్రవారం నిర్వహణ, మరమ్మతు పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఇఇ శ్రీనివాసరావు తెలిపారు. గణేష్ నగర్, పోర్ట్ కాలనీ, కళానగర్, బొట్టవానిపాలెం, స్వతంత్రనగర్, డాక్‌యార్డ్ కాలనీ, వాంబే కాలనీ, శ్రీనివాస్ నగర్, నగరం పాలెం ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదు.

5న జిప్సా ఎన్నికలు



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కరరావు

ప్రజాశక్తి -గాజువాక : వచ్చేనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం రోజున గాజువాక ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ జిప్సా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు జిప్సా అధ్యక్షులు పాలవలస భాస్కరరావు తెలిపారు. బుధవారం గాజువాకలో సమావేశంలో మాట్లాడుతూ, 5న గురుపూజోత్సవం వేడుకను నిర్వహించిన తర్వాత జిప్సా కమిటీ ఎన్నికలను నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఏటా మాదిరిగానే ఆర్ శోభన్‌బాబు, ఎం.జగ్గారావు, పి.మురళీసుందర్ సభ్యులుగా గల కమిటీ ద్వారా సంఘం అభివృద్ధికి నలుగురైదుగురు సీనియర్లను కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసి, వారిని సత్కరించాలని నిర్ణయించారు. సమావేశంలో జిప్సా ప్రధాన కార్యదర్శి గిరీష్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రమేష్ నాయుడు, మౌళి, వాసుదేవరావు, సత్యన్నారాయణ, రవికుమార్, వెంకటరావు, వెంకునాయుడు పాల్గొన్నారు..

యువ పారిశ్రామికవేత్తకు సత్కారం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సోమశేఖర్

ప్రజాశక్తి -పెందుర్తి : ప్రపంచ వ్యాపార వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జివిఎంసి 97వ వార్డు చినముషిడివాడకు చెందిన డిజైర్ టు డిజైన్ సంస్థ అధినేత సేనాపతి సోమశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. తాను గతంలో చదువుకున్న విజయనగరం జిల్లా రాజాం జిఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా రాణించిన తనను పూర్వవిద్యార్థిగా రాజాం కాలేజీ యాజమాన్యం గుర్తించిందని, ఈ మేరకు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సిఎల్‌వి‌ఆర్‌ఎస్‌వి ప్రసాద్ సత్కరించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ తమ కాలేజీ విద్యార్థి పారిశ్రామిక వేత్తగా మారి ఒక సంస్థను నెలకొల్పి, ఎందరికో ఉద్యోగం, ఉపాధి కల్పించడం ఆనందంగాఉందన్నారు.కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, ఐడిసి కన్వీనర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన జైళ్ల శాఖ జాతీయ సదస్సు



అధికారులకు జ్ఞాపికలు అందజేస్తున్న ఐజి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలో మూడు రోజుల జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది.. కొత్త క్రిమినల్ చట్టాలపై నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశంలో వివిధ రాష్ట్రాల జైళ్ల అధికారులు పాల్గొన్నారు. కొత్త చట్టాలపై అవగాహన, దేశవ్యాప్తంగా జైలు పరిపాలనను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై బిపిఆర్‌అండ్‌డి, ఎన్‌విపి లా కాలేజీల అధ్యాపకులు వివరించారు. జాతీయ సదస్సును విజయవంతంగా నిర్వహించిన కేంద్రకారాగారం అధికారులను, సిబ్బందిని జైళ్ల శాఖ ఐజి డాక్టర్ ఇంఢ్ల శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో విశాఖ కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి ఎస్.కిషోర్ కుమార్, అదనపు పర్యవేక్షణాధికారి ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'ఎసెన్షియా' ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

సిపిఎం, సిఐటియు, ఎఐటియుసి డిమాండ్



క్షతగాత్రులను పరామర్శిస్తున్న సిఐటియు నేతలు శంకర్, శ్రీను

ప్రజాశక్తి -అనకాపల్లి

అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని ఎసెన్షియా ఫార్మా పరిశ్రమలో జరిగిన భారీ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు, నాయకులు సిహెచ్ శివాజీ డిమాండ్ చేశారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు డొల్లతనాన్ని ఈ ప్రమాదాలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. యాజమాన్యాలకు ఇష్టానుసారంగా రాయితీలు ఇచ్చి పరిశ్రమల ఏర్పాటు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ కార్మికుల ప్రాణాలు రక్షణ కోసం గాని, ఉద్యోగ భద్రత, భద్రతా ప్రమాణాలు విషయంలోగాని ప్రభుత్వం చూపించడం లేదని విమర్శించారు.

కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి : సిపిఎం

అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ ఒక ప్రకటనలో కోరారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా అధికారులు స్పందించి వెంటనే బాధితులకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. మృతి చెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కంపెనీలో ప్రమాదాలపై ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందువల్లే ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని పేర్కొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : ఎఐటియుసి

ఎసెన్షియా ఫార్మా ప్రమాదంలో గాయపడిన వారిని మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల్లో తరచూ రియాక్టర్లు పేలి కార్మికులు చనిపోతున్నా యాజమాన్యాల పట్ల ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడంలో తీవ్ర జాప్యం వహిస్తున్నాయని విమర్శించారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

అచ్యుతాపురం : ఎసెన్షియా ఫార్మా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మొదట ప్రమాద సంఘటనా ప్రాంతాన్ని బుధవారం సిఐటియు నాయకులు ఆర్ రాము, గనిశెట్టి సత్యనారాయణ, కె.సోమనాయుడు, రామకృష్ణ తదితరులు హుటాహుటి వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భద్రతా చర్యలు చేపట్టడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. సంఘటనా ప్రాంతాన్ని టిడిపి నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, లాలం భవాని, జనసేన నాయకులు సుందరపు సతీష్ కుమార్, జనపరెడ్డి శ్రీనివాసరావు, బి.రాందాస్, జడ్పిటిసి సభ్యుడు లాలం రాంబాబు, కోన బుజ్జి, వైసిపి నాయకులు దేశంశెట్టి శంకర్రావు సందర్శించారు.



మృతదేహాలను తరలిస్తున్న అంబులెన్స్ ఎదుట బైఠాయించిన దృశ్యం

ఓపెన్ కాని డిజిటల్ సైన్ ఉన్న వన్‌బిలు

- రుణాలు మంజూరు చేయని బ్యాంకులు

- ఇబ్బంది పడుతున్న రైతులు

ప్రజాశక్తి-అనకాపల్లి



బాధిత రైతు రొంగలి దేముడు

రైతుల అవసరాల కోసం రుణాలు పొందేందుకు తమ భూమి పాస్ పుస్తకాలను బ్యాంకుల్లో పెడదామంటే అక్కడ డిజిటల్ సైన్‌తో వన్ బిలు ఓపెన్ కాకపోవడంతో బ్యాంకులు రైతులకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాలేదు. అనకాపల్లి మండలంలో పలు బ్యాంకుల్లో రైతులు రుణాల కోసం వెళ్తుంటే అక్కడ బ్యాంకు అధికారుల నుంచి ఇటువంటి సమాధానం రావడంతో ఈసురోమని వెనుదిరుగుతున్నారు. అనకాపల్లి మండలం రొంగలివాని పాలెం గ్రామానికి చెందిన సుమారు 20 మంది అనకాపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణాల కోసం దరఖాస్తు చేశారు. వారి మీ భూమితో పాటు వన్ బి డిజిటల్ సైన్‌తో సహా ఓపెన్ అవలేదు. సచివాలయాలు, మీసేవ, రిజిస్ట్రేషన్ కార్యాలయం ఓపెన్ అవుతుండగా బ్యాంకుల్లో మాత్రం బ్యాంకు డేటా ఓపెన్ అవలేదు. ఈ సమస్య భూముల రీ సర్వే అయిన గ్రామాల్లో ఉంది. అయితే రెవెన్యూ అధికారులను రైతులు సంప్రదించగా తాము ఆన్లైన్లో అప్డేట్ చేసామని, ఎందుకు ఓపెన్ కాలేదో తమకు తెలియదని సమాధానం చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఈ రెవెన్యూ మతలబుల సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

సిఐగా స్వామినాయుడు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న స్వామినాయుడు

ప్రజాశక్తి-కశింకోట : కసింకోట సిఐగా అల్లు స్వామినాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్వామి నాయుడు గతంలో కసింకోట ట్రైన్ ఎస్సైగా, ఏ కోడూరు, ముంచంగిపుట్టు, మునగపాక, ఎస్సైగా, అనకాపల్లి ట్రాఫిక్ ఎస్ఐగా పని చేశారు. అనంతరం సిఐగా పదోన్నతి పొంది కొయ్యూరు, రాజవొమ్మంగిలో పని చేశారు. రాజవొమ్మంగి నుండి బదిలీపై కసింకోట వచ్చారు. సిఐ స్వామి నాయుడుకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు శంకర్ ఫౌండేషన్ కంటి వైద్యులు బుధవారం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు కళ్లజోళ్ళు మందులు అందించారు. శంకర్ ఫౌండేషన్ వైద్యులు డాక్టర్ అయిన్, డాక్టర్ రోహిత్ పర్యవేక్షణలో ఆప్తాల్మిస్ట్ డాక్టర్ చందన, ఆసుపత్రి సిబ్బంది లావణ్య ప్రసాద్ తదితరులు పరీక్షలు చేశారు.

24 వరకు ఆధార్ నమోదు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని దాలివలస, కేజేపురం గ్రామాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఈ నెల 24 వరకు పనిచేస్తాయని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎస్.అప్పలరాజు తెలిపారు. అర్హులైన వారంతా తమ వివరాలను, సెల్ ఫోన్ నెంబర్‌తో అనుసంధానం చేసుకొని ఆధార్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు గల కొత్త వారికి కూడా అందిస్తారని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



వినతిపత్రం ఇస్తున్న వ్యకాస నాయకులు

ఉపాధి హామీ గ్రామసభల్లో

కూలీలకు ఉపయోగపడే పనులు గుర్తించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు గుర్తింపునకు ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూలీలకు ఉపయోగపడే పనులు తక్కువగా ఉన్నాయని, మెటీరియల్ ఛార్జీల ద్వారా చేయవలసిన పనులు ఎక్కువగా ఉన్నాయని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి.దొర పేర్కొన్నారు. ఈ గ్రామసభల్లో ప్రభుత్వం సూచించిన కొన్ని పనులను వెంటనే మార్పులు చేయాలని, చెరువులు, లింక్ రోడ్లు, శ్మశాన వాటికలకు రోడ్లు వంటి కూలీలకు ఉపయోగపడే పనులు గుర్తించాలని కోరారు. ఈ మేరకు బుధవారం ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పశువులు, గొర్రెలు, కోళ్ళఫారాలు, పట్టుపురుగుల షెడ్లను హార్టికల్చర్‌తో ముడిపడిన పనులను మెటీరియల్ చార్జీలతో మార్చాలని కోరారు. వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీలకు, సన్న చిన్నకారు రైతులకు పనులు కల్పించే ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని వామపక్షాల ఒత్తిడితో యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేస్తుందని, ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వ కూలీలకు సంబంధం లేని పనులు గుర్తింపునకు ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. దీనిని వెంటనే పున:పరిశీలన చేయాలని, లేకుంటే కూలీలు నుండి వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎండి కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సరగడం రామానాయుడు మాట్లాడుతూ ఫ్యాక్టరీ క్రషింగు సమీపిస్తున్న ఓవర్ ఆయిల్ పనులు చేయడానికి కార్మికులను విధుల్లోకి తీసుకోకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రావి సూరిబాబు, నాగేశ్వరరావు, శరకనా అప్పలనాయుడు, ప్రకాష్ పాల్గొన్నారు.

రెండు వారాల్లోనే శిథిలమైన రోడ్డు

-రూ.30 లక్షలతో మరమ్మతులు
-ఒక్క వర్షంతోనే యథాస్థితికి
-ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు..



రోడ్డు శిథిలమై నీరు చేరిన దృశ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి నుంచి పాడేరు వరకు ఉన్న రోడ్డులో ఏర్పడిన పెద్ద పెద్ద గోతులను రూ.30 లక్షలతో ఇటీవల మరమ్మతులు చేశారు. ఈ పనులు జరిగి రెండు వారాలు గడవలేదు.. ఈ రోడ్డు శిథిలమైంది. ఈ రోడ్డు ప్రయాణించే వారు నరకాన్ని చూసి వస్తుంటారని ప్రజల అభిప్రాయం. ముడుకుల్లోతు గోతులతో, వర్షాకాలంలో చెరువులను తలపిస్తూ ఉండేది. ఈ పరిస్థితుల్లో ఈ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాల్సి ఉండగా గోతులు కప్పడానికి టిడిపి కూటమి ప్రభుత్వం రూ.30 లక్షలు మంజూరు చేసింది. అందులో 20 శాతం జీఎస్టీ సొమ్ము పోగా మిగిలిన 22 లక్షలతో ఇటీవల గోతులు కప్పే కార్యక్రమం చేశారు. పనులు జరిగిన రెండు వారాల్లోనే కేవలం ఒక్క వర్షంతోనే ఈ రోడ్డు మరమ్మతులకు గురై యధాస్థితికి చేరింది. దీంతో ప్రయాణికుల ఇక్కట్లు తిరిగి మామూలుగానే ఎదుర్కొంటున్నారు. గోతులను కూడా కనీసం పూర్తిస్థాయిలో కప్పడానికి ఈ డబ్బులు ఏ మూలకు సరిపోక అధికారులు తలలు పట్టుకున్న తప్పనిసరి పరిస్థితుల్లో ఉన్నదానిలో కాస్త గోతులను కప్పారు. అనకాపల్లి నుంచి చోడవరం వరకు ఉన్న రోడ్లో గుండాలు వీధి, యూనియన్ బ్యాంకు, చిన్న బాబు కాలనీ, రిక్షా కాలనీ, దర్జీ నగర్, మామిడిపాలెం, చోడవరం రోడ్‌లో ఉన్న గోతులు కేవలం పది రోజుల్లోనే యధాస్థితికి చేరడంతో ప్రయాణికుల పాట్లు వర్ణనాతీతం. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి

ప్రజాశక్తి -కసింకోట

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న విశ్వ భారతి జూనియర్ కళాశాలలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభావతి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై మానభంగాలు, అరాచకాలు, దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వాలు, పాలకులు కఠినమైన శిక్షలు విధించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించే నిర్భయ వంటి చట్టాలను పటిష్టంగా అమలు పరచడంలో ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజల ప్రాణాలను కాపాడుతున్న మహిళా డాక్టర్లను సైతం చిత్ర హింసలకు గురిచేసి అత్యాచారం చేసిన దుండగులను ఇప్పటివరకు శిక్షించలేదని పేర్కొన్నారు. డాక్టర్ మౌమిత హత్యాచార కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని దేశమంతా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజలను రక్షించవలసిన ప్రభుత్వాలే తమకు ఏమీ పట్టలేనట్లు వ్యవహరిస్తుంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఏమి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డి.డి.వరలక్ష్మి, కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు రమేష్‌బాబు

పక్కాగా ఓటర్ల నమోదు

ప్రజాశక్తి-కె.కోటపాడు : బూత్ స్థాయి అధికారులందరూ ఇంటింటికి వెళ్లి ఓటర్ల నమోదు పక్కాగా నిర్వహించాలని స్థానిక తహసీల్దార్ రమేష్ బాబు అన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో బిఎల్వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని, అవసరమైన చోట్ల అంగన్వాడి ఆయాల సహకారం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఉపతహసిల్దార్ రమేష్, మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

23న గ్రామ సభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 23న అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పనులపై నిర్వహించే గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని డిఎల్‌డివో మంజులవాణి పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సచివాలయ సిబ్బంది, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ గ్రామ సభలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రానున్న నాలుగున్నర సంవత్సరాల్లో 75శాతం ఉపాధి హామీ పథకం, 25 శాతం పంచాయతీ నిధులతో చేపట్టే కార్యక్రమాలు గ్రామ సభల ద్వారా తీర్మానం చేయాలని సూచించారు. సమావేశంలో ఎండిఓ నరసింహారావు, తుమ్మపాల కార్య నిర్వహణ అధికారి ఈశ్వరరావు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కశింకోట : ఉపాధి హామీ పనులపై సమీక్షలు జరపాలని డిఎల్‌డివో మంజులవాణి ఆదేశించారు. కసింకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఏపీవో, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. 23న అన్ని గ్రామ పంచాయతీలోని ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో ఏంపిడిఓ శేషు బాబు, ఉపాధి హామీ ఆఫీసర్ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న నాగజగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి సత్తెమ్మ తల్లి పండగ మహోత్సవ సందర్భంగా బుధవారం దాసరి గడ్డి రోడ్డులో ఉన్న అమ్మవారి దేవాలయానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆడారి అప్పారావు కార్యదర్శి దాడి శివకృష్ణ చేతుల మీదగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడ్డేడ మురళి, దూలం ప్రసాద్, పొలిమేర శివ అప్పారావు, కమిటీ సభ్యులు దొడ్డి రాము, దాడి శ్రీను, దాడి అప్పారావు, బొడ్డేడ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని తానాం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల స్కూల్ కమిటీని బుధవారం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి, మాజీ జడ్పిటిసి పైల జగన్నాథ రావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, వరి వసంతరావు, అనిల్ కుమార్ తదితరులు బుధవారం ఘనంగా సత్కరించారు. స్కూల్ కమిటీ చైర్మన్‌గా ఆర్.నాగరాజు, వైస్ చైర్మన్‌గా కె.కుమారి, సభ్యులు ఎన్నికయ్యారు.



చైర్మన్ నాగరాజు, సభ్యులను సత్కరిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కేంద్రం అయినప్పటికీ అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం అనకాపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన శిక్షణ తరగతులలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ సరైన సౌకర్యాలు, మందులు, వైద్య పరీక్షలకు సరైన సౌకర్యాలు లేవని, వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడంతో వైద్యులు విశాఖ కేజీహెచ్‌కి రోగులను రిఫర్ చేస్తున్నారని, దీనివలన పేషెంట్లు చాలా ఇబ్బందులు గురవుతున్నారని, ఈ సమయంలో కొంతమంది ప్రాణాలు మార్గమధ్యంలోనే పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని రక్షించి ప్రజల అవసరాలకు ఉపయోగించాలని కోరారు. ల్యాండ్ పూలింగ్‌లో అనేక అవకతవకలకు అప్పటి రాజకీయ నాయకులతో కలిసి రెవిన్యూ అధికారులు పాల్పడ్డారని, వాటి అన్నింటిపై సమగ్రమైన దర్యాప్తు చేయించి, దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనకాపల్లి -చోడవరం రహదారి గుంతలమయమైందని, దానిని పునర్నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, బి ఉమా మహేశ్వరరావు, కె తెలయ్యబాబు, భీశెట్టి అప్పారావు, బోడి రాజు, టి.సురేష్, డిడి వరలక్ష్మి, జి.సుభాషిణి, కె.ఈశ్వరరావు, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రసూతి మరణాలు నివారణకు పటిష్ట చర్యలు



మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో ప్రసూతి మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ప్రసవ సమయంలో మాతృ మరణాలపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆమె సమీక్షించారు. నవంబర్ 2023 నుండి జూన్ 2024 వరకు జరిగిన 13 ప్రసూతి మరణాలపై సమీక్షించారు. రక్తపోటు, రక్తహీనత వంటి సాధారణ పరీక్షలు తో పాటు డెలివరీ కు వచ్చిన ప్రతి గర్భిణులకు జ్వర పరీక్షలు నిర్వహించాలన్నారు. ఏ ఏ ప్రదేశాలలో, ఏ ఏ కారణాలతో ఎక్కువగా గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో గుర్తించాలని సూచించారు. రక్తహీనత, గర్భస్థ సమస్యలపై స్త్రీలకు క్షుణ్ణమైన అవగాహన కల్పించాలన్నారు. సమస్యలు ఎదుర్కొంటున్న గర్భిణుల విషయంలో తగిన వైద్యం అందిస్తూ వారి కుటుంబ సభ్యులకు కూడా పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ఎఎన్ఎం ఆశా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ బాలాజీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, డిఐఓ డాక్టర్ చంద్రశేఖర్ దేవ్, డిపిఎంఓ డాక్టర్ లూసి కార్డిల్య, డిపిహెచ్ఎన్ఓ నాగమణి, జిల్లాలోని సిహెచ్ సి, పిహెచ్ సి ల డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెదురుపర్తిలో పొలంబడి

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని వెదురుపర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఏం.స్వప్నా ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు, పొలంబడి రైతులు పాల్గొనడం జరిగింది

మొక్కలు నాటివేత

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం కొండపాలెం గ్రామంలో బుధవారం అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా నూకాంబికా మహిళా రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో సభ్యురాలు షేక్ యాకిరి చెందిన పొలంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో చైర్మన్ ఎం.గంగ లక్ష్మి, సీఈఓ సురేష్, రూప పాల్గొన్నారు.

303 రోజుకు నిరాహార దీక్ష

ప్రజాశక్తి- రాంబిల్లి : రాంబిల్లి మండలం పెదకలవలపల్లి గ్రామంలో తమ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు చేపట్టిన నిరాహార దీక్షలు బుధవారం నాటికి 303కు చేరాయి. తమ సమస్యలను పరిష్కంచే వరకు దీక్షలను విరమించేది లేదని స్పష్టం చేశారు. బుధవారం నాటి దీక్షల్లో మాజీ ఎంపిటిసి రాయి దేవుళ్ళు కూర్చున్నారు.

ఎస్‌సి వర్గీకరణపై నిరసనలు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతూ మాల మహానాడు, అంబేద్కర్ ఇండియా మిషన్, ఇతర సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా జిల్లాలో బుధవారం పలు చోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

మునగపాక : ఎస్సీల రిజర్వేషన్ ఉప వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్రాలకు అనుమతినిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా మండల కేంద్రం మునగపాకలో బుధవారం మాల, మాల ఉపకులాల నాయకులు బంద్ చేపట్టారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు సెలవులు ప్రకటించాయి. అంబేద్కరిజమే పునాది అధ్యక్షులు రాజాన బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఉమ్మలాడ బైపాస్ జంక్షన్లో రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, కోనపల్లి రామ్మోహన్‌రావు, పిల్లి అప్పారావు, మైలపల్లి పోతురాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యాన సుప్రీం తీర్పుపై మండల కేంద్రంలో స్థానిక రైవాడ అతిథి గృహం నుంచి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కాటపల్లి అప్పారావు, కార్రి సాయి సుందరరావు, వేచలపు గంగాధర్, పతివాడ నాగభూషణం ఇతర నాయకులు పాల్గొన్నారు.

వడ్డాది : దేశవ్యాప్త బంద్‌లో భాగంగా బుధవారం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో నిరసన ప్రదర్శన చేశారు. వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో ధర్నా చేసి మానవహారంగా నిర్వహించారు. అనంతరం వడ్డాది, విజయరామరాజుపేట హైస్కూళ్లు, జూనియర్ కళాశాలకు వెళ్లి బందుకు సహకరించాలని ఉపాధ్యాయులను కోరగా, మధ్యాహ్న భోజనం అనంతరం తరగతులను రద్దు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొత్తపల్లి శ్రీనివాస్, నాయకులు బూసి కోటి, శేఖర్ అప్పారావు, కామరాజు, మీసాల మోహన్ పాల్గొన్నారు.

అనకాపల్లి : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో అనకాపల్లిలో ప్రదర్శన నిర్వహించారు. వర్గీకరణ వద్దు.. ఐక్యతే ముద్దు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మిషన్ నాయకులు గొంది అప్పారావు, శివ, గణేష్, మహేష్, దివాకర్, రాజన్న, బుజ్జి పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం నర్సీపట్నంలో బంద్ చేపట్టారు.ఉదయం దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. సినిమా థియేటర్లు, పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బస్సులు కదల్లేదు. దూర ప్రాంతాలకు వెళ్లే భద్రాచలం, రాజమండ్రికి వెళ్లే బస్సుల సైతం కాంప్లెక్స్‌లోనే కొద్ది సేపు నిలిచిపోయాయి.

గొలుగొండ : ఎస్సీ వర్గీకరణపై మండలంలో ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అప్పారావు, కార్యదర్శి బి.అప్పారావు, కన్వీనర్ జువ్వల వరహాలబాబు, మండల గౌరవ అధ్యక్షులు కాపారపు అప్పారావు, డివిజన్ మీడియా కన్వీనర్ ఎన్.చిరంజీవి, మండల కో కన్వీనర్ మెల్లిపాక శివ,మండల నాయకులు పాల్గొన్నారు.ఏఎల్ పురంలో దళితులు ఆందోళన చేపట్టారు.వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు, సర్పంచ్ లోచల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : రావికమతం మండలం కొత్తకోట, తదితర గ్రామాలలో బంద్ సంపూర్ణంగా జరిగింది. కొత్తకోటలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లతో పాటు ప్రయివేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మల్లేటి రాజు, బి.బుల్లిబాబు, పూడి దేవ, టి.శేఖర్, పూడి అప్పారావు, కాగిత గంగరాజు, అర్జున్‌రావు పాల్గొన్నారు.



వడ్డాది హైస్కూల్లో నిరసన తెలుపుతున్న దృశ్యం

మాడుగుల : మాల మహానాడు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో అన్ని దుకాణాలు, పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. దుకాణ యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రతినిధి మరువాడ ఈశ్వరరావు, మాల ఉపకులాల ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంతీర్పుకు వ్యతిరేకంగా రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి (న్యూఢిల్లీ) పిలుపు మేరకు భారత్‌బంద్‌లో భాగంగా స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద దళిత సంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. మాల మహానాడు నేత బూల జగ్జీవన్ అధ్యక్షతన నిర్వహించిన నిరసనలో 200మందికి పైగా కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఎఐడిఆర్ఎఫ్ అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుప్రీం తీర్పు ఆర్టికల్ 341కి వ్యతిరేకమని, దీన్ని పున్న సమీక్షించాలని డిమాండ్ చేసారు. దళిత నాయకులు పాలేటి పెంటారావు, బూసి వేంకటరావు మాట్లాడుతూ దళితుల్ని విడదీసే కుట్ర మానుకోవాలన్నారు. .దిష్టి బొమ్మ దహనానికి కార్యకర్తలు ప్రయత్నించగాఎసిపి త్రినాథ్, సీఐ ఎర్రమనాయుడు ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్యక్రమంలో గుంజా చింతయ్య , మదిరి రాంబాబు , పరంధామయ్య , బంద స్వామి, బూల భాస్కరరావు పాల్గొన్నారు...

సిహెచ్‌సిలో స్వీపర్లతో...

సెలైన్లు పెట్టించడం సరికాదు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు స్వీపర్లచే వైద్యం అందిస్తున్నారని వేంపాడు ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం అంశాలపై సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా అధికారులు సమీక్షించారు. ఎంపీటీసీ సభ్యులు కుంచె మధు మాట్లాడుతూ, నక్కపల్లి సిహెచ్‌సీలో రోగులకు ఆసుపత్రిలో పనిచేస్తున్న స్వీపర్లు సెలైన్ పెడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. వైద్యులు మాత్రమే రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు.ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఫిట్ నెస్ సర్టిఫికెట్లు కోసం వస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సర్టిఫికెట్లు అందజేయాలని, ఇందుకోసం ఒక సమయం కేటాయించాలన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ శిరీష మాట్లాడుతూ స్వీపర్లతో రోగులకు సెలైన్ ఎక్కించడం లేదని బదులిచ్చారు. విద్యార్థులు ఇబ్బందులు కలగకుండా సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కొంతమంది అధికారులు రాజకీయం చేస్తున్నారని, వేంపాడు ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు పనులకు రూ.25 లక్షలు మంజూరయ్యాని, ఇందుకు సంబంధించిన వివరాలను హెచ్‌ఎం ను అడిగితే కాలయాపన చేశారని ,ఈ విషయాన్ని డీఈవో దృష్టికి తీసుకు వెళ్తే గాని సమాచారం రాలేదని ఎంపీటీసీ మధు అన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండాలన్నారు.

కాగిత ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు మాట్లాడుతూ, పలు అంశాలపై సమాచారం అడిగితే కొంతమంది అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారని ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. ఉద్దండపురం సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో వెల్ నెస్ సెంటర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదని చెప్పారు. ఇటీవల ఆ భవనానికి రంగులు మార్పు చేసి అప్పగించేసారని, నిధులు ఇవ్వకుండా రంగులు మార్పు చేసి భవనాన్ని ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. చినతీనార్లలో బోరు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సభ్యుల అప్పలస్వామి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు.బోరు ఏర్పాటుకు స్థలం చూపిస్తే వెంటనే బోరు తవ్విస్తామని ఆర్‌బ్ల్యూఎస్ ఏఈ నాగభూషణం బదులిచ్చారు. ఏపీవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈనెల 23న అన్ని పంచాయతీ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నామన్నారు. గోకులం షెడ్లలు మంజూరుకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈనెల 23న నిర్వహించనున్న గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు.గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు ముందస్తుగా ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు రైతులు సద్వినియోగపరిచే విధంగా పనులు గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అంబేద్కర్, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, మండల పరిషత్తు ఏవో సీతారామరాజు, ఈఓపిఆర్ డి సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు .

సర్వసభ్య సమావేశంలో సభ్యులు


హాజరైన ఎంపిపి, అధికారులు


మాట్లాడుతున్న రీ సర్వే డీటీ

ఓటర్ల సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి- కోటవురట్ల:ఓటర్ల సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలని రీసర్వే డిటి నాని బాబు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 20 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి 1 వరకు ఉన్నందున ఎటువంటి తప్పులు లేకుండా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్వహణను ధర్మకర్తల మండలికి అప్పగింత

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్వహణ బాధ్యతలను బుధవారం దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవోల సమక్షంలో ఆలయ నిర్వహణ బాధ్యతలను వ్యవస్థాపక ధర్మకర్తల మండలికి బుధవారం అప్పగించారు. వ్యవస్థాపక ధర్మకర్త స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దేవాదాయశాఖ నుంచి ఈ భాధ్యతలను స్వీకరించారు. రెండేళ్ల క్రితం ఈ ఆలయాన్ని దేవదాయ, ధర్మాదాయశాఖ ఆధీనంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆలయానికి సంబంధించి వచ్చే రాబడి కన్నా వ్యయం ఎక్కువగా ఉండటంతో నిర్వహణ భారంగా మారడంతో ఈ బాధ్యతను ధర్మకర్తల మండలికి అప్పగించారు.


కాలువను పరిశీలిస్తున్న డిఇ

సాగు నీరు వృథా కాకుండా చర్యలు

ప్రజాశక్తి-నాతవరం:మండలంలో తాండవ జలాశయం కుడి, ఎడమ కాలువలను డిఈ. అనురాధ పరిశీలించారు. కుడి కాలువలో ఆక్వాడేట్ 4.2 కిలోమీటర్ వద్ద మీరు వృథాగా పోవడాన్ని గమనించిన ఆమె నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకుంటామని డిఈ చెప్పారు. చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ నాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ప్యాకేజీ ఇవ్వాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:కల్లుగీత కార్మికులకు ప్యాకేజీ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు కోరారు. మండలంలోని రాజయ్యపేటలో కల్లుగీత కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూసేకరణ చేస్తున్న సందర్భంలో ఆ భూములలో తాటి ఈత చెట్లను తొలగించడం జరుగుతుందని, దీని కారణంగా కల్లుగీత వృత్తి కోల్పోతున్న గీత కార్మికులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ రూ 15 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పి.మాధవస్వామి, బి.అప్పలరాజు, జీ.రాజు, పి.తాతాజీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అప్పలరాజు

టిడిపి కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన టీడీపీ కార్యకర్తలకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశంసాపత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అఫీషియల్ యాప్ మన టీడీపీ యాప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారందరికి బుధవారం అయ్యన్న స్వగృహంలో ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సహంగా పని చేయాలని సూచించారు.


ప్రశంసాపత్రాన్ని ఇస్తున్న స్పీకర్ అయ్యన్న


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ, జెవివి ప్రతినిధులు

చెకుముకి సైన్స్ సంబరాలపై పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి చీడిపల్లి తలుపులు తెలిపారు. బుధవారం చెకుముకి సంబరాలు సంబంధించి జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంబరాలకు విద్యార్థులు హాజరు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు, విశ్రాంత గ్రంథాలయాధికారి, జెవివి యాక్టివిస్ట్ జి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో ఉపమాక రోడ్డు సమీపంలో షిరిడి సాయిబాబా ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఆలయ ధర్మకర్త గంగిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి పాల్గొన్నారు .

ఇ- క్రాప్ నమోదు చేయాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: పంట వేసిన ప్రతి రైతు ఇ -క్రాప్ నమోదు చేయాలని తహసిల్దార్ అంబేద్కర్ సూచించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి ఉమాప్రసాద్ ఆధ్వర్యంలో విఆర్‌ఓలు, రైతు సేవా కేంద్రాల సహాయకులు, విలేజ్ సర్వేయర్లలతో సమావేశం నిర్వహించారు. ఇ- క్రాప్ నమోదు పై శిక్షణ ఇచ్చారు. సెప్టెంబర్ 15వ తేదీ లోపు ఇ- క్రాప్ నమోదు పూర్తి చేయాలన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిషాన్, పంట రుణాలు, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు వంటివి లబ్ధి చేకూరాలంటే ఇ- క్రాప్ నమోదు తప్పనిసరి అని అన్నారు. పంట వేసిన ప్రతి కౌలు రైతుకు సిసిఆర్‌సి కార్డులు నమోదు చేయాలన్నారు .


మాట్లాడుతున్న తహసీల్దార్



బ్యాగులు అందజేస్తున్న ప్రిన్సిపల్ శ్రీదేవి

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి బుధవారం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను అందజేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు


బెడ్ షీట్స్ అందజేస్తున్న దాతలు

ఆసుపత్రికి బెడ్ షీట్స్ వితరణ

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి అనకాపల్లికి చెందిన అప్పలనాయుడు (బుజ్జి), వైజాగ్ కు చెందిన శ్రీధర్ వర్మ 100 బెడ్ షీట్స్‌ను అందజేశారు. బుధవారం తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, దాతలు చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరాజుపేట సర్పంచ్ కాళ్ల శ్రీను, టిడిపి నాయకులు దార్ల కృష్ణ, పొడగట్ల రమణ, హెడ్ నర్స్ వరలక్ష్మి పాల్గొన్నారు.

సిఐకి అభినందనలు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి సిఐ కుమారస్వామిని బుధవారం వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, ఆ పార్టీ నేతలు ఎలమంచిలి తాతబాబు, అల్లు రమణ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఇటీవల కుమారస్వామి సిఐగా బాధ్యతలు స్వీకరించారు.


అభినందిస్తున్న నేతలు


ఫొటోలను తిలకిస్తున్న కమిషనర్ సంపత్‌కుమార్

ఫొటోగ్రఫీ ప్రదర్శన భావోద్వేగాన్ని కలిగిస్తుంది

-జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఫొటోగ్రఫీ ప్రదర్శన భావోద్వేగాన్ని కలిగిస్తుందని, ప్రదర్శనలో ఫొటోలు సమాజ శ్రేయస్సుకు వారధిగా నిలిచాయని జివిఎంసి కమిషనర్ పి.సంపత్‌కుమార్ పేర్కొన్నారు. వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యాన 185వ ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భంగా విశాఖ మ్యూజియంలో ఏర్పాటుచేసిన ఫొటో ప్రదర్శనను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో జర్నలిస్టులు తీసిన ఫొటోలు అందర్నీ ఆకర్షిస్తూ సందేశాత్మకంగా, సమాచారపరంగా, సమాజ హితంగా భావోద్వేగానికి గురి చేస్తూ ఆలోచింపచేసేలా ఉన్నాయని, వారి సజనాత్మకత అభినందనీయమని ప్రశంసించారు. ప్రదర్శనలో ఒక్కొక్క ఫొటో ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. నగర అందాలు, క్రీడల ప్రాముఖ్యత, నేవీ డే విన్యాసాలు, వాహన ప్రమాదాలు, అత్యవసర సేవలు, థింసా డాన్స్, భారీ జాతీయ జెండా ప్రదర్శన, వంజంగి వ్యాలీ, ఫిషింగ్ బోట్స్, నీటిలో యోగాసనాలు తదితర అద్భుతమైన ఫొటోలు ఆకర్షిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయ ఫొటోగ్రఫీ పోటీల్లో అవార్డులు పొందిన విశాఖ నగరానికి చెందిన ఫొటో జర్నలిస్టులు డెక్కన్ క్రానికల్ పి.ఎన్.మూర్తి, కె.మురళీకృష్ణ, ద హిందూ కెఆర్.దీపక్, వి.పి.రాజు, సాక్షి పి.లీలామోహనరావు, ఎండి నవాజ్, టైమ్స్ ఆఫ్ ఇండియా ఎన్.కనక, ఎ.శరత్‌కుమార్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జి.సత్యనారాయణ, ఫ్రీ లాన్సర్ బలివాడ గోపీకృష్ణలను కమిషనర్ సత్కరించారు. జివిఎంసి కమిషనర్‌ను వైజాగ్ ఫొటో జర్నలిస్టులు సత్కరించి పర్యావరణహిత వినాయకుని ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, మ్యూజియం క్యురేటర్ కె.వి.రమణ, ఫొటో జర్నలిస్టులు జి.తిరుపతిరావు, రాజా పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటనపై కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, హత్యాచారాలను అరికట్టాలని సిఐటియు శ్రామిక మహిళ కమిటీ, ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరీ మాట్లాడుతూ, కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం, పాములవాకలో బాలికపై అత్యాచారాలు రోజు రోజుకు పెరుగు తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కె.వి.సూర్యప్రభ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ప్రెసిడెంట్, సెక్రటరీ మహాలక్ష్మి, రమణమ్మ, సామ్రాజ్యం, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అరుణ, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు పాల్గొన్నారు.

అనకాపల్లి : వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు నిరసనగా సిఐటియు, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. వైజాగ్ బస్టాప్ వద్ద నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు మాట్లాడారు. అంగన్వాడీ, ఆశా, యూనియన్ నాయకులు బి రమణమ్మ, ఇందిరా, మోహన, రామలక్ష్మి, సూర్య, రమణమ్మ తవిటమ్మ, ఐద్వా జిల్లా నాయకులు గంటా సుభాషిణి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు చలపతి పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ పోలీస్ స్టేషన్ ఎదుట గాజువాక -ఎలమంచిలి మెయిన్ రోడ్డుపై సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యాన మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఐద్వా జిల్లా అధ్యక్షులు మాణిక్యం మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ప్రశాంతి, పి.అనిత, లావణ్య, గౌరీ పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆంధ్ర మెడికల్ కళాశాల నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాదిమంది జూనియర్ డాక్టర్ల పాల్గొన్న బైక్ ర్యాలీ జగదాంబ జంక్షన్ మీదుగా మానసిక ఆసుపత్రి వరకు సాగింది. అక్కడ ధర్నా నిర్వహించారు.జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టి.పృథ్వీరాజ్, కార్యదర్శి డాక్టర్ వై.రాజివివేక్ పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, శ్రామికమహిళా జిల్లా కన్వీనర్ పి.మణి మాట్లాడుతూ, మహిళలకు రక్షణ కల్పించే చట్టాలున్నా వాటిని పటిష్టంగా అమలు చేయలేని ప్రభుత్వాలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మేరి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు ఎ.సీతాలక్ష్మి, ఎం.సుబ్బారావు, కె.కుమారి, కెవిపి చంద్రమౌళి, శివ,రాజు, పి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన రవీంద్రనగర్, ఊర్వశి జంక్షన్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బొట్టా ఈశ్వరమ్మ, పి.సావిత్రి, గౌరి, గాయత్రి, నళిని, హేమలత, మోహిని పాల్గొన్నారు.

ఎఐడిఎస్ఒ ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.అభిలాష్, ఎస్. గోవిందరాజు, ప్రమీల పాల్గొన్నారు.

గాజువాక : మహిళా డాక్టర్‌పై హత్యాచార ఘటనపై విశాఖ భెల్ యూనిట్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన. చేపట్టారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి, జిటిపి ప్రకాష్ మాట్లాడుతూ, ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి అవలంభించడం దారుణమన్నారు. ఎస్ జగన్నాథరావు, ఎస్.అప్పారావు, కనకారావు, జి అచ్చెన్నాయుడు, కె.కేశ్వ, ఆర్.జనార్దనరావు, కె.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పెందుర్తి : దోషుల్ని కఠినంగా శిక్షించాలని బుధవారం పోలీస్‌స్టేషన్ ఎదుట మెయిన్ రోడ్డుపై సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో నిరసన, మానవహారం చేపట్టారు. ఐద్వా నేత బి. రమణి మాట్లాడుతూ హత్యాచార నిందితుడిని శిక్షించడంలో బెంగాల్ ప్రభుత్వం దాగుడుమూతలాడడం దుర్మార్గమన్నారు. ఆశా కార్యకర్త పద్మ, అంగన్వాడి కార్యకర్త జయ, ఆర్‌పి సుధ సిఐటియు నాయకులు అప్పలనాయుడు శంకరరావు పాల్గొన్నారు

ఉక్కునగరం : వైద్య విద్యార్థినిపై హత్యాచారాన్ని నిరసిస్తూ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ రోడ్డులో నిరసన చేపట్టారు. యూనియన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు యు రామస్వామి వైటి దాసు మాట్లాడుతూ, దేశంలో తరచూ కోల్‌కతా తరహా ఘటనలు చోటుచేసుకోవడం భయాందోళనలకు గురి చేస్తున్నా యన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు ఎన్ రామారావు టివికె. రాజు మహేశ్వరరావు మధు గంగాధర్ పాల్గొన్నారు.

మధురవాడ :మధురవాడ జివిఎంసి జోనల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. సిఐటియు జోన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పి రాజ్‌కుమార్, డి కొండమ్మ, నాయకులు జి.మంగశ్రీ, కె.పుష్ప, కె.సావిత్రి, కె.గంగమ్మ పాల్గొన్నారు.

తగరపువలస :సిఐటియు, ఐద్వా భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని సిఐటియు కార్యాలయం నుంచి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్ అప్పలనాయుడు, ఐద్వా ప్రతినిధులు పద్మ, లక్ష్మి, శాంతమ్మ, గున్న, రమణమ్మ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు

నోటీసులు జారీ చేసిన ఎంఇఒ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నడుపుతున్నారు. సుమారు వందమంది చిన్నారులకు రెండు గదుల్లో క్లాసులు నిర్వహిస్తూ విద్యా ప్రమాణాలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. అంత మంది విద్యార్థులకు ఒకే ఒక్క మరుగుదొడ్డి ఉంది. ఎటువంటి అనుమతులు లేని హాస్టల్ కూడా నిర్వహిస్తున్నారు. దీనిపై ఎంఈఓ తలుపులను వివరణ కోరగా కోచింగ్ సెంటర్‌కు ఎటువంటి అనుమతులు లేవన్నారు. అటువంటి కోచింగ్ సెంటర్‌లను తమ దృష్టికి వచ్చినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.


గదిలో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్

మండలంలో అనాధి కారికంగా నడుపుతున్న సిద్ధార్థ నవోదయ కోచింగ్ సెంటర్, రామానుజన్ నవోదయ కోచింగ్ సెంటర్ సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్‌లకు బుధవారం ఎంఈఓ తలుపులు నోటీసులు అందజేశారు. ఏ అనుమతులతో కోచింగ్ సెంటర్లను నడుపుతున్నారో 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆయన తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా హాస్టల్, కోచింగ్ సెంటర్లు నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్ధంగా నడిపితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విశాఖ మార్కెట్‌లో హుండాయ్ ఎక్స్‌టర్ నైట్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : లక్ష్మీ హుండాయ్ ఆధ్వర్యాన హుండాయ్ ఎక్స్‌టర్ నైట్ ఎడిషన్ నూతన వాహనాన్ని బుధవారం లక్ష్మీ హుండాయ్ రామ టాకీస్, గాజువాక బ్రాంచ్‌లలో కంపెనీ టెరిటోరియల్ సేల్స్ మేనేజర్ అశ్విన్, ఇనిస్టిట్యూషనల్ సేల్స్ మేనేజర్ జాలే శ్రీనివాస్ విశాఖ మార్కెట్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ హుండాయ్ సీఈవో డాక్టర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎక్స్‌టర్ నైట్ ఎడిషన్ అత్యంత అద్భుతమైన ఫీచర్స్, ఆకర్షణీయమైన 5 రంగుల్లో అందుబాటులో ఉందని తెలిపారు. దీని ఎక్స్ షోరూం ధర రూ.8,38,200 అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ హుండాయ్ బెంగళూరు సిఇఒ రఘు, అకౌంట్స్, ఫైనాన్స్ జనరల్ మేనేజర్ కిషోర్ కుమార్, క్లస్టర్ హెడ్ వెంకట్, సేల్స్ మేనేజర్ సునీల్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న సిఇఒ శ్రీనివాస్ తదితరులు

ప్రయివేటు హాస్టళ్లపై పర్యవేక్షణ చేయాలి

-బాధిత విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలి-సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం


బాధిత విద్యార్థులతో మాట్లాడుతున్న లోకనాథం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలోని ఓ ఆశ్రమంలో ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు ఏకలవ్య లేదా ఏపీ రెసిడెన్షియల్‌లో సీట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం లోకనాథం మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఏకలవ్య, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో పిటిజీ, వెనుకబడ్డ గిరిజన విద్యార్థులకు సీట్లు సరిపడా కేటాయించక పోవడంతో చదువు నిమిత్తం ఏజెన్సీ విద్యార్థులు వివిధ సంస్థలను ఆశ్రయిస్తున్నారన్నారు. ప్రైవేటు హాస్టళ్ల అన్నింటిపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. వాటికి ప్రభుత్వ అనుమతులు, నిబంధన ప్రకారం వసతులు ఉన్నవా లేవనేది పర్యవేక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హాస్టల్స్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ పర్యవేక్షణ లేక పోవటమే ఈ సంఘటనకు కారణమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.